# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 71 EDITOR:CHERUKU UPENDAR, DATE : TUESDAY 11 JULY 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 71, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : మంగళవారం 11 జూలై 2023 పేజీలు : 4 వెల : 5/-


### తెలంగాణ
## సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

**నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



జగిత్యాల- ప్రభాత సూర్యుడు

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ నిలుస్తుందని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మేదిని కళా క్షేత్రం వారి బోనాల పండుగ

మిగతా 2లో...

పెండింగ్ బిల్లులపై వివరణ ఇచ్చిన

## రాజ్ భవన్..!

**ఇప్పటికే మూడు బిల్లులు ఆమోదించామని స్పష్టం**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలో గత కొంతకాలంగా ప్రగతి భవన్, రాజ్‌భవన్ మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా పెండింగ్ బిల్లుల అంశపై సీఎం కేసీఆర్, గవర్నర్ తమిళిసై మధ్య విభేదాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. పెండింగ్ బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదని బీఆర్ఎస్ సర్కార్ ఆమెపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో గత కొంతకాలంగా ప్రగతి భవన్, రాజ్‌భవన్ మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా పెండింగ్ బిల్లుల అంశపై సీఎం కేసీఆర్,

మిగతా 2లో...

## కర్ణాటక స్ట్రాటజీలో..
# తెలంగాణ



- కర్ణాటకలో సక్సెస్ అయిన ఫార్ములానే తెలంగాణలో అమలు
- ఎప్పుడు అవసరమైనా వచ్చేందుకు రాహుల్ .. ప్రియాంక సిద్ధం
- ముఖ్యమంత్రి అవినీతిపైన ప్రతీ స్థాయిలోనూ ప్రచారం చేసేలా కార్యచరణ
- ఖమ్మం సభ విజయవంతంతో ఉత్సాహం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఓ సినిమా హిట్ అయిందని అదే ఫార్మలాతో సినిమాలు తీయడం సహజమే. అయితే ఆ ఫార్మలాలో వైవిధ్యం లేకపోతే మొదటికే మోసం వస్తుంది. సినిమా ఫ్లాప్ అవుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ..కర్ణాటకలో ఉపయోగించిన ఫార్మలానే తెలంగాణలో ఉపయోగిస్తోంది. కర్ణాటక తరహాలోనే తెర ముందు చేయాల్సినవి చేస్తూనే తెర వెనుక ప్రయత్నాలు కూడా జోరుగా నిర్వహించేస్తున్నారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో దక్షిణాదిన తెలంగాణ ఉంది. కర్ణాటక గెలుపు తెలంగాణలోనూ కొనసాగుతుందని పార్టీ నేతలు ధీమాగా చెబుతున్నారు. పార్టీ హైకమాండ్ ఇప్పటికే పార్టీ నేతలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తోంది. వ్యూహాలు సిద్ధం చేస్తోంది. తెలంగాణలో ఎప్పుడు అవసరమైనా వచ్చేందుకు సిద్ధమని రాహుల్ .. ప్రియాంకహామీ ఇచ్చారు. పార్టీ ఇంఛార్జ్ థాక్రే చేరికల వ్యవహారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సమయంలో కర్ణాటకలో సక్సెస్ అయిన ఫార్ములానే తెలంగాణలో

మిగతా 2లో...

"నేను కొట్టినట్లు చేస్తా..నువ్వు ఏడ్చినట్లు చెయ్యి"

**కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరుపై**

## పొంగులేటి సెటైర్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వెలువడుతున్న

మిగతా 2లో...

## యూసీసీకి బీఆర్ఎస్ వ్యతిరేకం

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:

ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లును బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ సోమవారం స్పష్టం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖలీద్ సయిఫుల్లా రెహ్మానీ, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్, తదితరులు ప్రగతి భవన్ లో కేసీఆర్ ను కలిసి, యూ సీసీని వ్యతిరేకించాలని కోరారు. ఈ బిల్లును తాము అంగీకరించమని వారికి హామీ ఇచ్చిన కేసీఆర్ ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. రెచ్చ గొడుతూ పబ్బం గడిపేందుకే యూసీసీని తీసుకు వస్తు న్నారని ఆరోపించారు. దేశ ప్రజలను విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, దురుద్దేశ్యంతోనే దీనిని తీసుకు వస్తోందన్నారు. విభిన్న ప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి.. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, కానీ ఈ ఐక్యతను కేంద్రం చీల్చే కుట్ర చేస్తోందన్నారు. అందుకే తాము దీనిని

మిగతా 2లో...

### ప్రతిపక్షాలపై
## మంత్రి హరీష్ రావు ఫైర్



సంగారెడ్డి- ప్రభాత సూర్యుడు

ప్రతిపక్షాలపై మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో అయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ తో పేగుబంధం వుంది. తెలంగాణ పై ఫేక్ ప్రేమ ప్రతిపక్షాలది ఫెవికల్ ప్రేమ కేసీఆర్ ది. ఎన్నికలు రాగానే అధ్యక్షులు మార్చుతున్నారు. ఔట్ డేటెడ్ లీడర్లను చేర్చుకున్న మీకు ఓటమి తప్పదు. మీ ప్రయత్నాలు ఫలించావు.. ప్రభంజనం బీఆర్ఎస్ దే. కాంగ్రెస్ వాళ్ళు కర్ణాటకలో 600 పెన్షన్ ఇచ్చి ఇక్కడ ఫేక్ మాటలు చెబుతున్నారు.

మిగతా 2లో...

## నానమ్మకు ప్రేమతో..!

**రూ. రెండున్నర కోట్ల సొంత ఖర్చుతో**

## పాఠశాల నిర్మించిన కేటీఆర్



కామారెడ్డి- ప్రభాత సూర్యుడు

తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన ఓ ట్వీట్ ఇప్పుడు అందరిని ఆకర్షిస్తుంది?తన నాన్నమ్మ సోంత ఊరు పై ప్రేమను చాటుకోవడం ఇప్పుడు కామారెడ్డి జిల్లా కోనపూర్‌లో పండగ వాతవరణాన్ని సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. మంత్రి కేటిఆర్ నాన్నమ్మ వెంకటమ్మ సోంతూరు బీబీపేట మండలం కోనపూర్. కాగా గత ఏడాది మే 10 వ తేదీన కామారెడ్డి జిల్లా కోనపూర్‌లో పర్యటించారు మంత్రి. ఆ సమయంలోనే తన సోంత డబ్బులతో పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు.
అప్పటి నుంచి రెగ్యూలర్‌గా మానిటర్ చేస్తూనే

మిగతా 2లో...

## ఎంపీ విజయేంద్రప్రసాద్‌తో బండి సంజయ్ భేటీ

### సినిమా కోసమేనా?

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్‌తో ఎంపీ బండి సంజయ్ భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన బండి అరగంటకు పైగా పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న వరంగల్ సభలోని బండి ప్రసంగాన్ని తిలకించారు. ప్రసంగం పూర్తిగా విన్నాక బండికి పలు సలహాలు, సూచనలు విజయేంద్రప్రసాద్ చేసినట్లు తెలియవచ్చింది. అయితే ఈ భేటీ వెనుక ఏం జరిగింది..? ఈ సమయంలోనే ఎందుకు భేటీ అయ్యారు..? అనేది తెలియట్లేదు గానీ సోషల్ మీడియాలో, బీజేపీ, బీఆర్కాగా.. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సూచన మేరకు బండి.. విజయేంద్రప్రసాద్ ఇంటికెళ్లి భేటీ అయ్యారని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆ మధ్య 'రజాకార్ ఫైల్స్' సినిమాకు దర్శకత్వం వహించాల్సిందిగా సీనియర్



నేతలు తరుణ్ చుగ్, బండి సంజయ్‌గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోసారి నడ్డా ప్రస్తావనకు తీసుకురావడంతో సినిమా గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా గతంలో ఆయన రజాకార్ల ఆగడాలపై దర్శకత్వం వహించిన 'రాజన్న' సినిమా గురించి ప్రస్తావన వచ్చిందని సమాచారం. తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశాలు, గతంలో హైదరాబాద్ రాష్ట్రంలో పేదలపై జరిగిన అరాచకాలు, దాష్టీకాలపై 'రజాకార్ ఫైల్స్'సినిమా తీసేందుకు బీజేపీ

మిగతా 2లో...

### ఈటల, అర్వింద్‌కు
## కమాండోల భద్రత

**బీజేపీ నేతలకు హై సెక్యూరిటీ**



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో పాటు ఎంపీ ధర్మపురి అరవింద్‌లకు కేంద్ర బలగాలు భద్రత కల్పించనున్నాయి. ఇద్దరు నేతలు ఇతీజూట భద్రత పరిధిలోకి వెళ్లనున్నారు. ఈటలకు వై ప్లస్, అర్వింద్ కు వై సెక్యూరిటీ, ఇద్దరికీ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కేటాయించనున్నారు.

మిగతా 2లో...

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక
# బోనాల పండుగ

(మొదటిపేజీ తరువాయి)
కార్యక్రమాల పోస్టర్లను ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే సాంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, నాట్యాచార్యుడు బొమ్మిడి నరేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులపై వివరణ ఇచ్చిన
# రాజ్ భవన్..!

(మొదటిపేజీ తరువాయి)
గవర్నర్ తమిళిసై మధ్య విభేదాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. పెండింగ్ బిల్లులను గవర్నర్ ఆమోదించడం లేదని బీఆర్ఎస్ సర్కార్ ఆమెపై విమర్శలు చేసింది. అలాగే ఇందుకు సంబంధించిన అంశంపై సుప్రీం కోర్టులో కూడా వాడీవేడిగా వాదనలు జరిగాయి. ఇప్పటికీ ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే గవర్నర్ బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారంటూ అధికార పార్టీ నేతలు ఆమెపై విరుచుకుపడుతున్నారు. అయితే తాజాగా పెండింగ్ బిల్లుల అంశానికి సంబంధించి రాజ్‌భవన్ వివరణ ఇచ్చింది. గవర్నర్ తమిళసై సౌందరరాజన్ వద్ద ఎటువంటి బిల్లులు ప్రస్తుతం పెండింగ్‌లో లేవని తెలిపింది. గతంలోనే ఈ 3 బిల్లులను గవర్నర్ ఆమోదించారని స్పష్టం చేసింది. అలాగే మరో రెండు బిల్లులను రాష్ట్రపతి పరిశీలను పంపారని తెలిపింది. మిగిలి ఉన్న బిల్లలపై కూడా వివరణ కోరుతూ రాష్ట్ర సర్కార్‌కు తిరిగి పంపామని వివరించింది.

## కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరుపై
# పొంగులేటి సెటైర్

(మొదటిపేజీ తరువాయి)
నేపథ్యంలో హస్తం పార్టీ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షర్మిల చేరికకు సంబంధించి పార్టీలో పెద్దవాళ్ళు ఉన్నారని, ఈ వ్యవహారాన్ని వాళ్లే చూసుకుంటారని తేల్చిచెప్పారు. ఏపీ వెళ్లి సీఎంవో అధికారులను మాత్రమే కలిశానని, సీఎం జగన్‌ను తాను కలవలేదని వివరణ ఇచ్చారు. తన సంస్థకు చెందిన కాంట్రాక్ట్ సంబంధించిన అంశాలు అధికారులతో చర్చించానన్నారు. షర్మిల టాపిక్ ఏమాత్రం చర్చించలేదని, వైఎస్‌ఆర్సీపీ పార్టీని తెలంగాణలో జగన్ వద్దనుకున్నారన్నారని వెల్లడించారు. సోమవారం సీఎల్పీ నేత భట్టి నివాసానికి వెళ్లిన పొంగులేటి ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు.
కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తమ జిల్లా నేత భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలవాలని వచ్చామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లాకు సంబంధించిన రాజకీయాలపై భట్టితో చర్చించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనను బంగాళాఖాతంలో కలపడంపై చర్చించామన్నారు. కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరు “నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చెయ్యి” అన్నట్లుగా ఉందంటూ సెటైర్ విసిరారు. రాష్ట్రంలో ఇప్పుడు రెండే వర్గాలు ఉన్నాయని.. అవి ఒకటి ప్రభుత్వ అనుకూల వర్గం, రెండు వ్యతిరేక వర్గం అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఈసారి కేసీఆర్‌ను ఇంటికి పంపాలని బలంగా డిసైడ్ అయి ఉన్నారన్నారు.

## నానమ్మకు ప్రేమతో..!
## రూ. రెండున్నర కోట్ల సొంత ఖర్చుతో పాఠశాల నిర్మించిన
# కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)
ఉన్నారు. రూ. రెండున్నర కోట్లతో ఆధునిక హంగుల ఈ పాఠశాల భవనం నిర్మించారు. దీంతో పాటుగా గ్రామంలో రూ. 10 కోట్లతో పలు అభివృద్ధి పనులను సైతం ప్రారంభించారు. గ్రామానికి వెళ్లే దారిలో రూ.2.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు..75 లక్షలతో సీసీ రోడ్లు వేశారు. అలాగే 25 లక్షలతో గ్రామ పంచాయితీ నిర్మాణం చేపట్టారు. మరో 5 కోట్లను ప్రత్యేక నిధి కింద గ్రామానికి మంజూరు చేశారు.. వీటితో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. ఇళ్ల వరకూ రోడ్లు వేశారు. గ్రామంలో కుల సంఘాల భవనాలు, పలు ఆలయాల నిర్మాణాలు కూడా చేపట్టారు.

# కర్ణాటక స్ట్రాటజీలో తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)
అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. సునీల్ కనుగోలు టీం ఇప్పటికే గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చింది. తాజా చేరికలతో బలం పెంచుకున్నట్లుగా కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చాక అమలు చేసే హామీలను రాహుల్, ప్రియాంక తో ప్రకటించేలా చేయాలని పార్టీ నేతలు నిర్ణయించారు. తాజాగా ఖమ్మం సభలో ప్రకటించిన చేయూత వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిసైడ్ అయ్యారు. పటిష్టమైన క్యాంపెయిన్ చేపట్టాలి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీలు వీలైనంత ఎక్కువగా తెలంగాణ సభలకు హాజరవ్వాలి. నాయకులు తాత్కాలికంగానైనా విభేదాలు పక్కనపెట్టి ఒక్కటవ్వాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య ఐక్యత లేదని నాయకత్వం గుర్తించింది. మొదలు వారి మధ్య విభేదాలు పక్కనపెట్టి ఏకం కావాలి. కలిసుంటేనే గెలవగలం, లేదంటే పరాజయం తప్పదని డిల్లీ సమావేశంలోనే రాహల్ తేల్చి చెప్పారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వేటేస్తామని హెచ్చరికలు పంపారు. కర్టాటక తరహాలోనే తెలంగాణలోనూ ముఖ్యమంత్రి అవినీతి పైన ప్రతీ స్థాయిలోనూ ప్రచారం చేసేలా కార్యచరణ సిద్దం చేయాలని నిర్ణయించారు. పార్టీ వింగ్‌లనూ సన్నద్ధం చేయడం మరో ముఖ్యమైన పాయింట్. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా విభాగాలను క్రియాశీలం చేసి ఆయా వర్గాలకు చేరువ కావాలనేది మరో నిర్ణయం.

కుల సంఘాలు, కమ్యూనిటీ నెట్‌వర్క్‌లకు చేరువ కావాలని ఖర్గే నిర్దేశించారు. కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉండిన ముస్లిం, క్రిస్టియన్‌లను మళ్లీ వెనక్కి తెచ్చుకోవడంపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. కాంగ్రెస్ వ్యవస్థాగతంగా సుస్థిరం చేసేలా నేతలు కార్యకర్తలతో మమేకం కావాలి. పార్టీ అన్ని విభాగాలను క్రియాశీలం చేయడంతో పాటుగా శక్తివంతంగా ఎలక్షనీరింగ్ చేపట్టడం పైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.. ఆకర్షణీయ ఎన్నికల హామీలతో ప్రజలకు గ్యారంటీ కార్డ్ ప్రకటించాలని దీని పైన కసరత్తు చేయాలని పార్టీ నిర్ణయించింది.

**కొల్లాపూర్ కాంగ్రెస్ సభలో ఏం జరగబోతుంది..**
**కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ అదేనా?**
తెలంగాణ కాంగ్రెస్ రోజురోజుకు మరింత దూకుడుగా వెళ్తుంది. ఖమ్మం సభ విజయవంతంతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్ ఆ ఊపు ను కొనసాగించాలని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. అంతే స్థాయిలో ఉమ్మడి మహబూబ్ నగర్‌లోని కొల్లాపూర్ వేదికగా భారీ బహిరంగ సభకి సిద్ధమవుతుంది. ఈ నెల 20 న ఈ సభ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ తో పాటు ఏఐసిసి పెద్దలు హాజరుకానున్నట్లు సమాచారం. దాదాపు లక్ష మందితో సభ నిర్వహించడానికి ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసింది.


ఇక కొల్లాపూర్ సభతో పాటు పార్టీలో చేరికల అంశంపై జూపల్లి కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమావేశం అవుతున్నారు. సిఎల్పి నేత భట్టి విక్రమార్క నివాసానికి వెళ్లి భట్టి ని కలిసిన జూపల్లి.. సభకు రావాల్సిందిగా ఆహ్వానించారు. జూపల్లితో పాటు కాంగ్రెస్‌లో చేరనున్న వారి లిస్ట్ సైతం భట్టి కి ఇచ్చినట్లు సమాచారం. జూపల్లితో పాటు ఎమ్మెల్సీ కూచుకుంట్ల దామోదర్ రెడ్డి ఆయన కుమారుడు రాజేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాద్ రెడ్డి, బీజేపీ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ నేతలు సహా పలువురు కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఖమ్మం సభ నుండి ప్రతి 15 రోజులకో భారీ బహిరంగ సభ నిర్వహించడానికి కాంగ్రెస్ ప్లాన్ చేస్తుంది.. ఖమ్మం లో చేయూత ద్వారా 4 వేల పెన్షన్ అంతకు ముందు వరంగల్ లో రైతు డిక్లరేషన్, హైదరాబాద్ వేదికగా యూత్ డిక్లరేషన్ మాదిరి కొల్లాపూర్ సభలోనూ పలు పథకాలు ప్రకటించనున్నట్లు సమాచారం.. ఇప్పటికే కాంగ్రెస్ అధికారం లో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేస్తున్న 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత ప్రయాణం, నగదు బదిలీ పథకం లాంటివి కొల్లాపూర్ వేదికగా ప్రకటించానున్నారు..

# యూసీసీకి బీఆర్ఎస్ వ్యతిరేకం

(మొదటిపేజీ తరువాయి)
వ్యతిరేకిస్తున్నామన్నారు. యూసీసీ బిల్లుతో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, వివిధ మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటు హిందూ మతాన్ని ఆచరించే ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. దేశ ప్రజల అస్థిత్వానికి, తరతరాల సాంప్రదాయ సంస్కృతిక ఆచార వ్యవహారాలకు ఇది గొడ్డలిపెట్టుగా మారుతుందన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో జూపల్లి కృష్ణారావు చేరడంపై
# భట్టి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరే విషయంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. జూపల్లి కాంగ్రెస్‌లో చేరితే పార్టీకి, రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరే సమయంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈరోజున బంజారాహిల్స్‌లోని భట్టి విక్రమార్క ఇంటికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి?, జూపల్లి కృష్ణారావు వెళ్లారు. మహబూబ్‌నగర్‌లోని భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం అలాగే కాంగ్రెస్‌లో చేరే విషయంపై కూడా భట్టి విక్రమార్కతో వారు చర్చించారు. కొల్లాపూర్‌లో నిర్వహించబోయే బహిరంగ సభకు రావాలని భట్టిని ఆహ్వానించామని.. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ నేతలు కూడా హాజరుకానున్నారని జూపల్లి కృష్ణారావు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కుమారుడు మేఘా రెడ్డి కూడా పార్టీలో చేరతారని వెల్లడించారు. అలాగే ఖమ్మం జిల్లా రాజకీయాలపై కూడా భట్టితో చర్చించామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించే అంశాలపై చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెండే వర్గాలు ఉన్నాయని.. ఒకటి ప్రభుత్వ అనుకూల వర్గం కాగా మరొకటి వ్యతిరేక వర్గమని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు బలంగా నిర్ణయించుకున్నారని వివరించారు. అలాగే కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల చేరికకు సంబంధించి పార్టీలో పెద్దవాళ్లు చూసుకుంటారని వెల్లడించారు.

# టీసీ బుక్కు లేవు.. నెలాగండి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పేద పీట వేస్తోందని ఎమ్మెల్యేలు, మంత్రులు పదే పదే చెబుతున్నా వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయని తెలిపేందుకు ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఓ విద్యార్థి ఇటీవలే హైదేరాబాద్ బహదూర్ పుర కేజీబీవీలో 8 వ తరగతి వరకు చదువుకొని 9వ తరగతికి మరో పాఠశాల్లో చేరేందుకు టీసీకి అప్లై చేసుకుంది. అయితే పాఠశాల ప్రిన్సిపాల్ తమ పాఠశాలలో టీసీ బుక్ అయిపోయిందని ఉన్నతాధికారులకు చెప్పామని, అక్కడ నుండి టీసీ బుక్‌లు రావడానికి నెల సమయం పడుతుందని చెప్పడంతో ఆ విద్యార్థిని ఏమి పాలుపోలేని స్థితిలో ఉండిపోయింది. ఆ విద్యార్థినికి 9వ తరగతి మరో పాఠశాల్లో చేరేందుకు ఆ పాఠశాల యాజమాన్యం టీసీ కావాలని కోరడంతో ఆ విద్యార్థిని తిరిగి కేజీబీవీ ప్రిన్సిపాల్ ను మరోసారి వేడుకొంది. దీంతో ప్రిన్సిపాల్.. సదరు పాఠశాలకు ఒక లేఖను పంపారు. తమ పాఠశాలలో టీసీ బుక్ వచ్చినంత వరకు అడ్మిషన్ కు అనుమతించండి అంటూ సిఫారసు లేఖ రాయడం గమనార్హం. రాష్టంలో విద్యావవస్థ దుస్థితికి ఈ ఘటన అద్దంపడుతుందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎంపీ విజయేంద్రప్రసాద్‌తో
# బండి సంజయ్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)
విశ్వప్రయత్నాలు చేస్తోందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. బండి సంజయ్ ఇలా ప్రత్యేకంగా ఇంటికెళ్లి మరీ భేటీ కావడం ఇది రెండోసారి. దీంతో సినిమా గురించే అనే వార్తలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. ఎస్ శ్రేణులు చిత్రవిచిత్రాలుగా చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉంటే.. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా కనిపించడంతో అప్పట్లో ఈ బండి సంజయే కదా.. ‘ఆర్ఆర్ఆర్’ మూవీ రిలీజ్ టైమ్‌లో హడావిడి చేసిందని గుర్తుకు తెచ్చుకుని మరీ విమర్శలు గుప్పిస్తున్నారు. అప్పట్లో సినిమాను, డైరెక్టర్ రాజమౌళిని విమర్శించారు. కాగా.. రాష్ట్రపతికోటాలో పెద్దల సభకు కేంద్రం రికమెండ్ చేయడంతో సోషల్ మీడియాలో రాజమౌళికి, ఆయన తండ్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే.. బండిపై మాత్రం ఓ రేంజ్‌లో నెటిజన్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు ట్రోల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికి రెండుసార్లు విజయేంద్రప్రసాద్‌తో ఇంటికెళ్లి మరీ భేటీ అయ్యారు.. అట్లుంటది మరి సినిమావోళ్లతోని అని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ప్రతిపక్షాలపై
# మంత్రి హరీష్ రావు ఫైర్

(మొదటిపేజీ తరువాయి)
మీరు గెలిచిన కర్ణాటక లో ముందు 4 వేల పెన్షన్ ఇవ్వండి. ఢిల్లీల గులాం గిరి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రజలే మాకు హై కమాండ్. ప్రతిపక్ష నాయకులు ఢిల్లీలో బటన్ ఒత్తితే ఇక్కడ యాక్షన్ చేస్తారు. ఢిల్లీకి తెలంగాణ ఆత్మగౌరవం కుదవపెట్టాల్సిన అవసరం లేదు. ప్రధాని మోడీ కోచ్ ఫ్యాక్టరీ కావాలంటే వ్యాగన్ యూనిట్ ఇచ్చారు. 20 వేల కోట్ల కోచ్ ఫ్యాక్టరీ ఎక్కడ 5 వేల కోట్ల వ్యాగన్ ఫ్యాక్టరీ ఎక్కడ. గుజరాత్ కి లడ్డు తీసుకుపోయి తెలంగాణ కి పిప్పర్ మెంట్ ఇచ్చారు. సహజంగా ఇచ్చే కేటాయింపులకు బిజెపి వాళ్ళు చంకలు గుద్దుకుంటున్నారని అయన అన్నారు.

## ఈటల, అర్వింద్‌కు
# కమాండోల భద్రత

(మొదటిపేజీ తరువాయి)
ఇద్దరి నాయకుల ఇళ్లకు సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు వెళ్లి.. పరిశీలించను న్నారు. ఈటలకు బుల్లెట్ ప్రూఫ్ వెహికల్ తో పాటు 11 మందితో కూడిన సీఆర్పీఎఫ్ బలగాలు సెక్యూరిటీ కల్పించనున్నారు. ఇక అర్వింద్ కు 8 మందితో కూడిన సీఆర్పీఎఫ్ బలగాలు రక్షణ కల్పించనున్నాయి. ఇంతకు ముందే ఈటల రాజేందర్‌కు వై ప్లస్ సెక్యూరిటీ ఈటల రాజేందర్ హత్యకు హుజూరాబాద్ బీఆర్ఎస్ ఇంచార్జ్ కౌశిక్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఇటీవల ఈటల జమున ఆరోపించారు. రూ. ఇరవై కోట్లు ఖర్చు పెడతానన్నారని ఆమె చేసిన ఆరోపణలు రాజకీయవర్గాల్లో సంచలనం రేకెత్తించాయి. దీంతో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తయింది. పోలీసు అధికారులతో భద్రతా సమీక్ష చేశారు. అయితే కేంద్రానికి కూడా ఈ విషయం మొరపెట్టుకోవడంతో వై ప్లస్ భధర్త కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక ధర్మపురి అరవింద్ కూడా తనపై కుట్రలు జరుగుతున్నాయని కేంద్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల ధర్మపురి అర్వింద్ ఇంటిపై ఎమ్మెల్సీ కవిత అనుచరులు దాడి చేశారు. ఆయన నియోజవవర్గంలో ఎక్కడ పర్యటించినా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారు. బీజేపీ కీలక నేతలకు కేంద్ర భద్రత కల్పించడంతో కలకలం బీజేపీ ముఖ్య నేతలిద్దరూ కేంద్ర భద్రత పెంచడం రాజకీయంగానూ చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణలో హత్యా రాజకీయాలకు ప్రణాళికలు వేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్న సమయంలో కేంద్రం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. నాయకుల ఆరోపణలు, విజ్ఞప్తులతోనే కేంద్రం భద్రత కల్పించదని.. వారికి ఇంటలిజెన్స్ సమాచారం వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల మధ్య మాటల మంటలు పెరుగుతున్నాయి. నేతలు సవాళ్లు విసురుకుంటున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఇంటలిజెన్స్ కు ఏమైనా సమాచారం వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. వారి సెక్యూరిటీని ప్రత్యేకంగా చూస్తున్న తెలంగాణ పోలీసులు వీరిద్దరికీ సెక్యూరిటీ కల్పించడంతో.. భద్రత విషయంలో రాష్ట్ర పోలీసులు రాజీ పడ్డారనే అభిప్రాయం వినిపించకుండా ప్రభు?తవం కూడా చర్యలు తీసుకుంటోంది. ముప్పు ఉందని చెబుతున్న వారి సెక్యూరిటీని పెంచుతోంది. వారికి ఎవరి నుంచి ముప్పు ఉంటుందో వారిపై నిఘా పెడుతున్నట్లుగా చెబుతున్నారు. ఏ రాజకీయ నాయకుడిపై దాడి జరిగినా అధికారంలో ఉన్నపార్టీకే చెడ్డ పేరు వస్తుందని.. అంటున్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌లకు భద్రత పెంచారు. కేంద్ర భద్రత బలగాలు ఇకనుంచి భద్రత కల్పించనున్నాయి. సీఆర్పీఎఫ్ భద్రత పరిధిలోకి ఇద్దరు నేతలు వుంటారు. ఇద్దరికీ బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కేటాయించినట్లు సమాచారం. భద్రత అడిగినా తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఈటల ఆరోపించిన విషయం తెలిసిందే. సోమవారం నాడు ఇద్దరు నాయకుల ఇళ్లకు సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు వెళ్లారు. ఈటల రాజేందర్‌కు వై ప్లస్ కేటగిరి, ధర్మపురి అర్వింద్‌కు వై కేటగిరి స్థాయి భద్రత కల్పిస్తారు

## సంపాదకీయం

# రష్యాతో ముందడుగు....

రెండు దశాబ్దాలుగా ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచంలో అన్ని దేశాలు ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటున్నాయి. కాబట్టి ఎక్కడ ఏ దేశంలోనైనా చిన్న సమస్య వచ్చినా మొత్తం ప్రపంచం తల్లడిల్లుతున్నది. తాజాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా అనేక ఒడిదుడుకులను చవి చూస్తున్నది. ప్రపంచ దేశాలు మన దేశంపైన కొన్ని ఒత్తిడులు తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ, మన ప్రభుత్వం దేశ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఒత్తిడులకు లోనుకాకుండా, రష్యాతో పలు వాణిజ్య వర్తక సంబంధాలు కొనసాగించడం మంచి నిర్ణయం. దీంతో మన విదేశీ నిల్వలు మరింత క్షీణించకుండా ఉన్నాయి. 2022 జనవరి నుంచి మునుపెన్నడూ లేని విధంగా రష్యాతో అనేక దిగుమతులు ఎక్కువగా, సరసమైన ధరలకు మనకు లభిస్తున్నాయి.జనవరి నుంచి మే వరకు రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు 286 శాతం పెరిగాయి. అంటే, 1,586 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన దిగుమతి జరిగింది. అదే సమయంలో బొగ్గు దిగుమతి 345 శాతం పెరిగి సుమారు 739 మిలియన్ అమెరికన్ డాలర్ల దిగుమతి జరిగింది. ఇతర పెట్రో ఉత్పత్తులు 570 శాతం పెరిగి సుమారు 889 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. ఇక ప్రాజెక్టు గూడ్స్ దిగుమతులు 53 శాతం పెరిగి 244 మిలియన్ అమెరికన్ డాలర్లు, సన్ ఫ్లవర్ ఆయిల్ 178 శాతం పెరిగి 242 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. గత 2021 సంవత్సరంతో పోలిస్తే, రష్యాతో భారత్ దిగుమతులు రెండు శాతం నుంచి ఏడున్నర శాతం పెరిగాయి. అదే సందర్భంలో కువైట్, నైజీరియా నుంచి మన దిగుమతులు తగ్గుముఖం పట్టాయి.ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఐదు నెలలుగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా యూరప్ ఖండంలో నాటో సభ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థలు రష్యాపై అనేక తీవ్రమైన ఆంక్షలు విధించాయి. అభివృద్ధి చెందిన చాలా దేశాలు ఉక్రెయిన్‌కు బాసటగా నిలిచి ఈ యుద్ధం మరికొన్ని రోజులు సాగే విధంగా సహకరిస్తున్నాయి. అంతేకానీ, యుద్ధం నివారించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయడం లేదు. ఈ యుద్ధం రెండు కూటములు మధ్య జరుగుతున్న యుద్ధం అంతర్గత ఆధిపత్య పోరుగా విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సందర్భంలో రష్యాతో పాటు చైనా ఆర్థిక వ్యవస్థ బలహీనపడటానికి పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆధిపత్య పోరులో భాగంగా ఈ అభివృద్ధి చెందిన దేశాలన్నీ ప్రపంచ ఆర్థిక సామాజిక వ్యవస్థలో అనేక మార్పులకు, ఒడుదుడుకులకు కారణమవుతున్నాయి.ఈ ఐదు నెలలు అనగా జనవరి నుంచి మే వరకు రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు 286 శాతం పెరిగాయి. అంటే, 1,586 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన దిగుమతి జరిగింది. అదే సమయంలో బొగ్గు దిగుమతి 345 శాతం పెరిగి సుమారు 739 మిలియన్ అమెరికన్ డాలర్ల దిగుమతి జరిగింది. ఇతర పెట్రో ఉత్పత్తులు 570 శాతం పెరిగి సుమారు 889 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. ఇక ప్రాజెక్టు గూడ్స్ దిగుమతులు 53 శాతం పెరిగి 244 మిలియన్ అమెరికన్ డాలర్లు, సన్ ఫ్లవర్ ఆయిల్ 178 శాతం పెరిగి 242 మిలియన్ అమెరికన్ డాలర్లు దిగుమతి జరిగింది. 2021 సంవత్సరంతో పోలిస్తే, రష్యాతో భారత్ దిగుమతులు రెండు శాతం నుంచి ఏడున్నర శాతం పెరిగాయి. అదే సందర్భంలో కువైట్, నైజీరియా నుంచి మన దిగుమతులు తగ్గుముఖం పట్టాయి.ముఖ్యంగా గత సంవత్సరం నైజీరియా నుంచి దిగుమతులు 5.1 శాతం ఉండగా నేడు 3.3 శాతానికి తగ్గాయి. కువైట్ నుంచి గత సంవత్సరం దిగుమతులు 5.1 శాతం ఉండగా, ప్రస్తుతం 2.9 శాతానికి తగ్గాయి. మొత్తంగా గత సంవత్సరం రష్యా నుంచి మనం చేసుకున్న దిగుమతులు కేవలం ఒక శాతం నుంచి రెండు శాతం మధ్యన ఉండగా, ప్రస్తుతం నాలుగు శాతానికి పెరిగాయి. దీనికి కారణం ప్రపంచ దేశాల కంటే రష్యా మనకు తక్కువ ధరలకు సరఫరా చేయడం, మన రూపాయి మారకం ఆధారంగా వ్యాపారం చేయడానికి సుముఖత వ్యక్తం చేయడం. చైనాతో మన దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. గత సంవత్సరంలో 15 శాతంగా ఉన్న వివిధ రకాల వస్తువుల దిగుమతులు నేడు 12 శాతానికి పడిపోయాయి. గతంలో మన దేశానికి రష్యా దిగుమతులు చేసే క్రమంలో 20వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం ఆరవ స్థానానికి చేరుకుంది. ఈ పెరుగుదల అంతా ఈ సంవత్సరం ఏప్రిల్ మే నెలలలోనే జరిగిన వాణిజ్య వర్తక సంబంధాలు ఆధారంగా నిర్ధారించినదే. ప్రస్తుతం మన దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రష్యాతో దిగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయి. అదే సందర్భంలో మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అనేక రంగాలలో రష్యా మనకు ఆర్థిక, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించింది.మన దేశ పాలకులు కూడా సమస్యల పరిష్కారానికి చర్చలే మార్గమని చెబుతున్నారు. కావున రష్యా-ఉక్రెయిన్ దేశాలు అంతర్జాతీయ శాంతి ఒప్పందాలకు లోబడి ప్రపంచ పౌరుల సంక్షేమం కోసం సాధ్యమైనంత త్వరగా యుద్ధానికి ముగింపు పలకాలని కోరుకుందాం. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు, ఉభయ దేశాల శ్రేయస్సు కోరే దేశాలు ఈ యుద్ధం ముగించడానికి ముందుకు రావాలని ఆశిద్దాం.

## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన

# జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల- ప్రభాత సూర్యుడు

నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం జగిత్యాల జిల్లాకు పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలోని జడ్పీ క్యాంప్ కార్యాలయంకి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుజిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత- సురేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కు శాలువా తో సన్మానించారు..వారి వెంట ,ఎమ్మెల్యే లు సంజయ్ కుమార్,కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది

## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీన్ రెడ్డి



పెద్దపల్లి- ప్రభాత సూర్యుడు

అత్యంత పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తేనని ఉపాధ్యాయ ఉమ్మడి హైదరాబాద్ నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ ఏవీన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్దపెల్లి జిల్లాశాఖ ఆధ్వర్యంలో గురువందనం స్థానిక వైశ్య భవనులో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏవీన్ రెడ్డి మాట్లాడు తూ, పూర్తిస్థాయి మౌలిక వసతులు లేకున్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న గురువులను సన్మానించుకోవడం శుభసూచకమన్నారు. ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతుల కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి లోపల, బయట కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎనిమిది సంవత్సరా లుగా ఉపాధ్యాయ పదోన్నతులు, ఐదు సంవత్సరాలుగా బదిలీలు లేవని అన్నారు. ప్రభుత్వం వెంటనే పదోన్నతులు బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థి సర్వతో ముఖ అభివృద్ధికి , నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేయాలన్నా రు. ప్రధానవక్త జిన్నా సత్యనారాయ ణ రెడ్డి మాట్లాడుతూ, అన్ని వృత్తులలో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మనం వన్నె తెచ్చే విధంగా నైతిక విలువలతో నడుచుకుని పేద విద్యార్థులకు విద్యతో పాటు సలహాలు సూచనలు ఇస్తూ వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చూడాలన్నారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్ , జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు గిరిధర్ రెడ్డి, కనకయ్య,శ్రీనివాస్ మండల విద్యాధికారులు సురేందర్, రాజయ్య, సంపత్ రావు, చాయ దేవి, కవిత జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# కనిపించని క్రిష్ణపట్టి గ్రామం..



నల్గొండ- ప్రభాత సూర్యుడు

పులిచింతల ప్రాజెక్ట్‌లో ఆ గ్రామం పూ ర్తిగా మునిగిపోయింది. ముంపు బాధితులైన అక్కడి గ్రా మస్తుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో జరుగుతున్న అక్రమాలతో ఆ గ్రామం మళ్లీ మునిగిపోతోంది. ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూనెలల తరబడి ప్రదక్షిణలు చేసినా వినతి పత్రాలకే పరిమితం అవుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. సర్వం కోల్పోయి ఊరు వదిలి వచ్చినా న్యాయం జరగ డం లేదని, పట్టాల బదలాయింపు పేరుతో లక్షలు విలు వ చేసే ప్లాట్లపై అక్రమంగా తిష్ట వేసి కోట్లు కూడగట్టుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా చింతల పాలెం మండల పరిధిలోని క్రిష్ణపట్టి ప్రాంతంలో పులిచింతల ప్రాజెక్ట్‌ను నిర్మించడంతో ఎగువన ఉన్న ప్రాంతంలో కొన్ని గ్రామాలు ముంపునకు గురయ్యాయి. అందులో భాగంగానే చింతలపా లెం మండలం అడ్లూరు గ్రామంలో ముంపు బాధితుల కోసం కోదాడ మండలం గుడిబండ ప్రాంతంలో సుమా రు 110 ఎకరాల్లో 1500 ప్లాట్ల లేఅవుట్‌తో ప్రభుత్వం పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఒక్కొక్కరికి 242 గజాల చొప్పున 1220 ప్లాట్లను లబ్ధిదారులకు కే టాయించారు. అందులో అడ్లూరు ముంపు బాధితులకు 946, శోభానాద్రిగూడెం, చింత్రియాలకు చెందిన వారికి 320 ప్లాట్లను కేటాయించారు. కాగా మిగిలిన 280 ప్లాట్లపై అక్రమార్కుల కన్ను పడింది. పులిచింతల ముం పు గ్రామాలన్నీ హుజూర్ నగర్ రెవెన్యూ డివిజన్ పరిధి లో ఉండడం, బాధితులకు ఏర్పాటు చేయబడిన అడ్లూరు ఆర్అండ్ఆర్ సెంటర్ కోదాడ డివిజన్ పరిధిలో ఉండ డంతో రెండు డివిజన్ల మధ్య తిరగడం గ్రామస్తులకు తలనొప్పిగా మారింది.ఓ పునరావాస కేంద్రం నుంచి మరో కేంద్రానికి ప్లాటును బదలాయింపు చేయాలంటే స్థానికంగా గ్రామసభలో తీర్మానం చేసి ఆమోదం పొందాలి. కోదాడకు సమీపంగా ఉండడం ఒక్కో ప్లాట్ యావరేజ్‌గా రూ.6 నుంచి రూ .10 లక్షల ధర పలుకుతుండడంతో అక్రమార్కులు ప్లాట్ బదలాయింపు లాజిక్‌ను అదనుగా చేసుకున్నారు. కొందరు క్రిష్టపట్టి ప్రాంతంలో చివరగా ఉన్న చింత్రియాల, నక్కగూడెం, కిష్టాపురం ఆర్అండ్ఆ ర్ సెంటర్లలో ఒక్కో ప్లాట్ రూ.60 వేల చొప్పున కొనుగో లు చేశారు. అక్కడి నుంచి ఎటువంటి గ్రామసభల ఆ మోదం లేకుండా రెవెన్యూ అధికారుల సహకారంతో నే రుగా ప్లాట్లను అడ్లూరు ఆర్అండ్ఆర్ సెంటర్‌కు బదలాయించేలా చేశారు. ఇలా సుమారు వందకు పైగా ప్లాట్ల ను అక్రమంగా బదలాయింపు పేరుతో మార్చుకుని ఆక్రమించారు. కొందరైతే నేరుగా డీటీపీ ద్వారా పట్టాలోని పేర్లను, ఫొటోలను మార్చడం, ఒకే ఎన్వోసీని కలర్ జీరాక్స్ చేసి పట్టాలు చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమ్మిన ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు 7 ఏళ్ల కాలపరిమితి అనే నిబంధన ఉండడంతో 2018లో కొనుగోలు చేసిన ప్లాట్లను అంతకు మందే కొన్నట్లుగా పట్టాలు మా ర్చారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమంగా పట్టాల బదలాయింపుతో స్థానికులకు అన్యాయం జరుగుతోందని డివిజన్ నుంచి జిల్లా అధికా రుల వరకు ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు హుజూర్ నగర్ ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నాలు చేసినా ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కే ఆర్అండ్ఆర్ సెంటర్‌లో అక్రమ బదలాయింపు పేరు తో కొందమంది పదుల సంఖ్యలో ప్లాట్లను హస్తగతం చేసుకున్నట్లు సమాచారం. గ్రామస్తులకు న్యాయం జరగకుండా రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులను సస్పెండ్ చేసి, సెంటర్‌లో మిగిలిన పట్టాలను గ్రామస్తులకు పంపిణీ చేయాలని అడ్లూరు వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# గతేడాది నాకు మాట ఇచ్చి ఎందుకు మరిచిపోయారు

## పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్పిన మాతంగి స్వర్ణలత



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి లష్కర్ బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూసే రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్పారు. “ఈ ఏడాది పూజలను ఎలాంటి లోపం లేకుండా సంతోషంగా అందుకున్నాను. గతేడాది నాకు మాట ఇచ్చి ఎందుకు మరిచిపోయారు. కావాల్సినంత బలాన్ని ఇచ్చాను, మీతోనే నేను ఉంటాను. వర్షాలు వస్తాయి కానీ కొంచం ఒడిదుడుకు అవుతుంది. అగ్నిప్రమాదాలు కూడా జరుగుతూనే ఉంటాయి. భయపడాల్సిన అవసరం లేదు. నా వద్దకు వచ్చిన ప్రజలను సుఖసంతోషాలతో చూసుకునే భారాన్ని మోస్తాను. ఐదు వారాల పాటు నాకు సాక పెట్టాలి. నైవేద్యం, టెంకాయ కొట్టాలి. ప్రతీ గడపను కాపాడే బాధ్యత నాదే. ఏది బయట పెట్టాలో ఏది పెట్టకూడదో నాకు మాత్రమే తెలుసు. ఇవన్నీ కడుపులో దాచుకొనేది నేనే.. తప్పనిసరిగా నాలోనే దాచుకొని ఉంటాను.. మీరు చేసే పూజలు అందుకుంటాను.. వచ్చే ఏడాది అన్ని పూజలు జరిపించండి..” అంటూ స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

మరోవైపు రంగం కార్యక్రమం చూసి భవిష్యవాణిని వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రంగం కార్యక్రమం కోసం ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత ఏడాది ప్రభుత్వంపై, అధికారులపై అమ్మవారు కన్నెర్ర చేసిన విషయం తెలిసిందే. తన నిధులు కాజేస్తున్నారంటూ అమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాతంగి స్వర్ణలత భవిష్యవాణి అనంతరం ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని అంబారీపై ఊరేగిం చనున్నారు. ఆ తరువాత పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకర్షణీయంగా నిలవ నున్నాయి. సాయంత్రం పోటెళ్ళతో పలహారం బండ్లు... ఊరేగింపు జరుగనుంది.

## బెస్ట్ షార్ట్ ఫిలిం పోటీలు



పెద్దపల్లి- ప్రభాత సూర్యుడు

జిల్లాలోని షార్ట్ ఫిలిం, యూట్యూబర్లకు వారి ప్రతిభను గుర్తించేందుకు సర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకు లు తమ్మెర మన్మోహన్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవసమాజ నిర్మాణమే ధ్యేయంగా షార్ట్ ఫిలింలు, యూట్యూబ్ కథా చిత్రాలు నిర్మించి పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 20 లోగా వారి చిత్రాలను 8886111981 నెంబర్ ద్వారా పంపవచ్చని వివరించారు. గడువులోగా అందిన షార్ట్ ఫిలింలు, యూట్యూబ్ కథా చిత్రాలను పరిశీలించి ఈనెల 23న గోదావరిఖని లో ప్రదర్శిస్తామని తెలిపారు. ఆసక్తి కలవారు సమాజాన్ని మేలుకొలిపే సందేశాత్మక చిత్రాలను నిర్మించి పోటీలకు పంపాలని సూచించారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ 10వేలు, ద్వితీయ రూ. 5వేలు, తృతీయ రూ. 3 వేలు నగదు బహుమతులు అందించి ప్రోత్సహిస్తా మని ప్రకటించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని షార్ట్ ఫిలిం, యూట్యూబ్ నిర్మాతలు, దర్శకులు సద్విని యోగం చేసుకుని వారి టాలెంట్ ప్రదర్శించుకో వాలని పిలుపుని చ్చారు. సమావేశంలో దర్శక, నిర్మాతలు, కళాకారులు మంద భాస్కర్ యాదవ్, మార్కు లక్ష్మన్, కుమార్ పటేల్, సదానందం, నీలి శ్రీకాంత్, రమాకాంత్, కచ్చు అంజయ్య, శేఖర్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

## కారులోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్న యువకులు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో ఘోర ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. దీంతో ప్రమాదాన్ని వెంటనే గమనించిన ఇద్దరు యువకులు కారులోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని యువకులను దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వివరాలు తెలియాల్సి ఉంది....

## గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడి రాధా కిషోర్ కొడుకు మృతి

ఖమ్మం- ప్రభాత సూర్యుడు



జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా కిషోర్ కొడుకు 29 ఏళ్ల శ్రీధర్ గుండె పోటు ఆకస్మికంగా మృతి చెందారు..ఈ రోజు ఉదయం శ్రీధర్ జిమ్ కు వెళ్లి వచ్చారు. అనంతరం నొప్పి వస్తుందని చెబుతూనే కుప్ప కులిపోయారు.. అనంతరం ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ కు చెప్పారు. నిన్న శ్రీధర్ సోదరుడు కొడుకు బార సాల జరిగింది. బారసాల కార్యక్రమం కు మాజీ మంత్రి రేణుక చౌదరి హాజరు అయ్యి వెళ్ళారు.. రేణుక చౌదరి కి రాధా కిషోర్ ముఖ్య అనుచరుడు గా వున్నారు..ఖమ్మం జిల్లాలో నిన్న గరికపాటి నాగరాజు అనే 32 వ్యక్తి గుండెపోటు తో మృతి చెందారు.. వరుసగా రెండు రోజులు ఇద్దరు యువకులు గుండె పోటు తో మృతి చెందిన ఘటన ఖమ్మం నగరంలో జరిగింది.

# సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

## సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమత ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి



జగిత్యాల- ప్రభాత సూర్యుడు

సెకండ్ ఏఎన్ఎం లను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని, పనిబారం తగ్గించాలని సెకండ్ ఏఎన్ఎం ల సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల మమత ఎమ్మెల్సీ కవితను కోరారు.సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మమతతో పాటు జయసుధ, జ్యోతి, పద్మ, శైలజ, జయప్రద, నీరజ లు కలిసి రెగ్యులరైజ్ చేయాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ విషయంలో ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించారని మమత తెలిపారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ తమపై పడుతున్న పని భారం తగ్గించాలని, ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో తీవ్రమైన పని ఒత్తిడి ఉందని, మాతా శిశు సంరక్షణ సేవలు, గర్భిణిల నమోదు మొదలు వారు ప్రసవించే వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలు చేయించడం భారంగా ఉందని కవిత దృష్టికి మమత తీసుకువచ్చారు. ప్రసవం వరకు తోడుండడం, పిల్లలకు టీకాల కార్యక్రమం, గృహ సందర్శన సేవలు, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాలు, మలేరియా, డెంగ్యూ వంటి కీటక వ్యాధుల నిర్మూలన, కుష్ఠ వ్యాధి నివారణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమముతో పాటు సీజనల్ వ్యాధుల చికిత్సలకు అన్నీ తామే చేస్తున్నామన్నారు.అంతేకాక కెసిఆర్ కిట్, డాటా ఎంట్రీ, ఇ-సంజీవని టెలిఫోన్ కాల్స్, 32 రిజిష్టర్ల డాటా ఎంట్రీ, టీకాల కార్యక్రమము, డేటా ఎంట్రీ వంటి అనేక పనులు మేము చేస్తు ఒత్తిడికి గురవుతున్నామని మమత వివరించారు.ప్రతి గ్రామంలో, అర్బన్ వార్డుల్లో ప్రజలకు దగ్గరగా ఉండి ఇళ్లిళ్లు తిరిగి వారి బాగోగులు చూసే ఏకైక ప్రభుత్వ శాఖ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అంటూ అందులో గత 16 ఏళ్లుగా పనిచేస్తున్న మాగురించి ఎవరూ పట్టించుకోవడం లేదని, వెంటనే మమ్మల్ని రెగ్యులర్ చేయాలని కోరారు.ప్రజల సంక్షేమనీ కోసం మేము తీవ్రంగా శ్రమిస్తున్న, మా సంక్షేమం గురించి ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలా మంది 2 వ ఏఎన్ఎం లు పదవీవిరమణకు దగ్గరగా ఉన్నారని, వారిని అందుబాటులో ఉన్న ఖాళీలలో సీనియరిటి, ఆర్ఓఆర్ ఆధారంగా ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా భర్తీ చేయాలని కవితకు విజ్ఞప్తి చేశారు.ముందుగా ఎంపిహెచ్ఏ మాదిరిగా మూలవేతనం, కరువుభత్యం,ఇంటి అద్దె చెల్లించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చూడాలని ఎమ్మెల్సీనీ మమత కోరారు.ఒకవైపు పని ఒత్తిడి మరోవైపు చాలీచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులను ఎదూర్కొంటున్నామని, పెరిగిన ధరలతో మా జీతాలు పోటీపడలేక జీవచ్ఛవంలా బతుకున్నామని, మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రెగ్యులరైజ్ చేయాలని మమత ఎమ్మెల్సీ కవిత కు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణను పరామర్శించిన కవిత

జగిత్యాల- ప్రభాత సూర్యుడు

ఇటీవల ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ .రమణ తండ్రి ఎల్.జి రాం స్వర్గస్తులైన సందర్భంగా ఎల్ .రమణ ను అయన నివాసంలో ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఆమె వెంట జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత లు వున్నారు.



## బండి సంజయ్‌పై ఇంత ప్రేమ ఏలనో..!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అధ్యక్ష పదవి కోల్పోయిన బీజేపీ నాయకుడు బండి సంజయ్‌పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత, ఎమ్మెల్యేకు ఎన్నడూ లేని అభిమానం పొంగుకొచ్చింది. అధ్యక్షుడిగా ఉన్నంతకాలం విమర్శల వర్షం కురిపించిన ఆయన.. ఇప్పుడు సడెన్‌గా వాయిస్ ఛేంజ్ చేశారెందుకు? ఆయనను తొలగించడం అన్యాయం అంటూ సదరు ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేయడం ఇప్పుడు అధ్యక్ష పదవి కోల్పోయిన బీజేపీ నాయకుడు బండి సంజయ్‌పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత, ఎమ్మెల్యేకు ఎన్నడూ లేని అభిమానం పొంగు కొచ్చింది. అధ్యక్షుడిగా ఉన్నంతకాలం విమర్శల వర్షం కురిపించిన ఆయన.. ఇప్పుడు సడెన్‌గా వాయిస్ ఛేంజ్ చేశారెందుకు? ఆయనను తొలగించడం అన్యాయం అంటూ సదరు ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మరి బండి సంజయ్‌కు సపోర్ట్‌గా కామెంట్స్ చేస్తున్న ఆ బీఆర్ఎస్ నేత ఎవరు? ఇప్పుడెందుకు ఆయన అలా కామెంట్స్ చేస్తున్నారు? ఇంట్రస్టింగ్ పొలిటికల్ స్టోరీ మీకోసం.. బీజేపీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఒక్కసారిగా ప్రేమ పొంగు కొచ్చింది. ఆయన్ను పదవి నుంచి తొలగించడంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. బీసీలకు ఆత్మగౌరవం కావాల్సిందేనని, అది బీజేపీ, కాంగ్రెస్‌లో మచ్చుకైనా దొరకదంటూ సీరియస్‌గా కామెంట్స్ చేశారు. అంతేకాదు.. పనిలోపనిగా బీసీలందరూ కేసీఆర్ వైపు వచ్చేయాలంటూ పిలుపునిచ్చారు. ఆయన ఖైరదాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్. ప్రస్తుతం తెలంగాణలో బీసీ కార్డ్ సెంట్రిక్‌గా పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన దానం నాగేందర్.. మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ కూడా బీసీ బిడ్డనే అని గుర్తు చేశారు. ఆ కారణంగానే ఆయన్ను పదవి నుంచి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని చూడలేకనే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని దానం నాగేందర్ అన్నారు. ప్రస్తుంం కాంగ్రెస్ బీసీ నాయకులు చేస్తున్న పోరాటం న్యాయమైనదే అని అన్నారు దానం. ఎన్నికల వరకు బీసీ అది.. బీసీ ఇది అంటూ పొగిడి.. చివరకు ఎన్నికల్లో టికెట్ కేటాయింపు, పదవుల కేటాయింపు వరకు వచ్చే సరికి హ్యాండ్ ఇస్తారని విమర్శించారు. అంతేకాదు.. బీజేపీలోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు దానం నాగేందర్. బీసీ బిడ్డ కాబట్టే బండి సంజయ్ కుమార్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని విమర్శించారు. బీసీని తొలగించి వేరే సామాజిక వర్గానికి అధ్యక్ష పదవిని కట్టబెట్టారని దుయ్యబట్టారు. మున్నూరు కాపు వర్గం కూడా బండి సంజయ్‌కు అన్యాయం జరిగిందంటూ తనకు ఫోన్ కాల్స్ చేస్తున్నారని తెలిపారు దానం.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్



మంథని- ప్రభాత సూర్యుడు

వర్షాకాలం ప్రారంభం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోనీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోని అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ సూచించారు.సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని పలు వీధులను మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపల్లి కుమార్ సందర్శించి పరిశీలించారు. పోచమ్మ వాడలో మిషన్ భగీరథ లైను పనులను పర్యవేక్షించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నీటి సమస్య ఉండడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి లక్ష్మి మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కు తెలియజేయగా ఆమె వెంటనే స్పందించి వైస్ చైర్మన్ అరేపెల్లి కుమార్ ను పాఠశాలకు పంపించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అందులో భాగంగానే ఆయన పాఠశాలను సందర్శించి నూతన భవనాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నిరసన ప్రదర్శన



నరసాపురం

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నరసాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఎంపీ నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకుండా అడ్డుకుంటున్నాడని నినాదాలు చేస్తూ పట్టణంలోని వీధుల్లో నిరసన ప్రదర్శన చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## బ్రేక్ ఫాస్ట్ విత్ జీఎస్ఆర్

పెద్దపల్లి- ప్రభాత సూర్యుడు

నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఏర్పాటు చేసిన కార్యక్రమం బ్రేక్ ఫాస్ట్ విత్ జీఎస్ ఆర్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టె ముక్కుల సురేష్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం మండలంలోని దేవునిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి అల్పాహారం చేస్తూ వారి సమస్యలు, బాధలు అడిగి తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రతిరోజు నియోజకవర్గ పరిధిలో రోజు ఒక్కో గ్రామంలో గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సురేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఉపసర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు రావిశెట్టి కుమార్, రావిశెట్టి శ్రీనివాస్, ముడుసు నరేష్, దేవేందర్ రాచకొండ, అనిల్, కుమ్మరి శ్రవణ్, ఉదయ్ కిరణ్, బొడ్డుపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215